పరిశోధనాభివృద్ధికి సెమినార్లు దోహదం

ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

సెమినార్‌లో మాట్లాడుతున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, ఫిబ్రవరి 8 : విద్యార్థుల పరిశోధనాభివృద్ధికి సెమినార్లు దోహదం చేస్తాయని మహాత్మా గాంధీ యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఎంజీయూ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో జరిగిన ఎకనామిక్ అసోసియేషన్ 9వ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశోధనపై దృష్టి సారించాలని, ఆ దిశగా నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, పర్యావరణ మార్పు, పునరుత్పాదక వనరులు అనే అంశఖూలపై విశ్వవిద్యాలయాల పరిశోధకులు తమ పరిశోధనలను నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కట్టా ముత్యంరెడ్డి, సెక్రటరీ బి. వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. అనంతరం నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ వీసీ జంధ్యాల బాలగంగాధర్ తిలక్ 'దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి' అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంజీయూ అర్థశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, సెస్ డైరెక్టర్ ఆచార్య రేవతి, చిట్టేడు కృష్ణారెడ్డి, కేవీ శశిధర్, డాక్టర్ పాండరయ్య, సైదులు, వివిధ యూనివర్సీల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19వ వార్డులో లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం

- సీఎండీకి కృతజ్ఞతలు తెలిపిన కొండూరు

19వ వార్డులో విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

నీలగిరి, ఫిబ్రవరి 8 : నల్లగొండ పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని శ్రీనగర్‌కాలనీ, సందిపాపిరెడ్డికాలనీ, ఆదిత్య కాలనీ, ఎన్జీఓస్ కాలనీలో లో ఓల్టేజీ సమస్య పరిష్కార మైంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించారు. స్పందించిన సీఎండీ దీనిని స్పెషల్ కేసుగా పరిగణించి రూ.10 లక్షలు మంజూరు చేశారు. దాంతో శనివారం వార్డులోని పలు కాలనీల్లో విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. వార్డు పరిధిలోని నాలుగు కాలనీల్లో విద్యుత్ సమస్య పరిష్కారం కావడంతో కొండూరు సత్యనారాయణ సీఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

పజ్జూరులో గుప్తనిధుల కోసం తవ్వకాలు

తవ్వకాలు జరిపిన స్థలాన్ని పరిశీలిస్తున్న గ్రామస్తులు

తిప్పర్తి, ఫిబ్రవరి 8: మండలంలోని పజ్జూరు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధులకోసం తవ్వకాలు జరిపారు. శనివారం ఉదయం పొలాలకు వెళ్తున్న రైతులు దీనిని గుర్తించి మాజీ సర్పంచ్ మొయీజ్‌కు సమాచారం అందించారు. దాంతో ఆయనతో పాటు గ్రామస్తులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మొయీజ్ మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న నాగశిల విగ్రహం తొలగించి ఆ ప్రాంతంలో తవ్వకాలు జరిపినట్లు గుర్తించామన్నారు. విషయమై ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 1999– 2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం స్థానిక కేఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, మారం వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, తేరటిపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆంజనేయులు, దుండిగళ్ల అశోక్, సులేమాన్, చక్రధర్, యాదయ్య, వజీర్, పూర్వ విద్యార్థులు డాక్టర్ రసూల్, శివగౌడ్, ఎండీ ఖాదర్, దీప్లా, హనుమ, అన్నపూర్ణ, సంధ్య, సుజాత, స్వాతి, రచన పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8: గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువ త ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్, మల్లం మహేశ్ కోరారు. శనివారం పట్టణంలో సంఘం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కొంతమంది యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పతాని శ్రీను, నాగేశ్వర్‌రావు, ఆశీర్వాదం, బాలాజీ పాల్గొన్నారు.

కులగణనలో కులాల వారీగా వివరాలను వెల్లడించాలి

బీసీహక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనుంజయనాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

దామరచర్ల, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో కులాల వారీగా వివరాలను వెల్లడించాలని బీసీహక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి. ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రూ.2 లక్షల కోట్లతో ప్రత్యేక బడ్జెట్‌ను రూపొందించాలని కోరారు. బీసీ గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చిలకరాజు శ్రీను, సీపీఐ మండల కార్యదర్శి లింగానాయక్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఏఎస్పీ మౌనిక
- మండల స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేత

డిండి : కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ మౌనిక

డిండి, ఫిబ్రవరి 8 : యువత క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్ అవకాశాలు మెరుగు పర్చుకోవాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. పోటీలలో మొత్తం 10 జట్లు పాల్గొనగా స్పోర్ట్స్ క్లబ్ చెర్కుపల్లి జట్టు మొదటి బహుమతి, డిండి జాలీ ఫ్రెండ్స్ రెండవ, నగారాదుబ్బతండాకు చెందిన గిరిజన యూత్ జట్టు మూడవ బహుమతి గెలుచుకున్నాయి. కార్యక్రమంలో సీఐ సురేశ్, ఎస్ఐ రాజు, యువకులు పాల్గొన్నారు.

తిప్పర్తి : విజేత జట్టుతో డీఎస్పీ శివరామ్‌రెడ్డి, సీఐ కొండలరెడ్డి, ఎస్ఐ సాయిప్రశాంత్

అందించారు. మొదటి బహుమతి పజ్జూరు టీమ్‌కు, రెండో బహుమతి తిప్పర్తి టీమ్‌కు, మూడో బహుమతి ఇండ్లూర్ టీమ్‌కు అందించారు. కార్యక్రమంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి : డీఎస్పీ

తిప్పర్తి : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా తిప్పర్తిలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు శనివారం డీఎస్పీ బహుమతులు అందించారు. మొదటి బహుమతి పజ్జూరు టీమ్‌కు, రెండో బహుమతి తిప్పర్తి టీమ్‌కు, మూడో బహుమతి ఇండ్లూర్ టీమ్‌కు అందించారు. కార్యక్రమంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

నల్లగొండ సిటీ : పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు శనివారం కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ పోటీల్లో మొత్తం 11 టీంలు పాల్గొనగా మొదటి బహుమతి కనగల్ టీం, రెండో బహుమతి చెట్లచెన్నారం జట్టు, మూడో బహుమతి తిమ్మనగూడెం టీం గెలుచుకున్నట్లు చెప్పారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రామ్‌రెడ్డి సహకారంతో విజేతలకు బహుమతులు అందించినట్లు చెప్పారు.

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 8 : నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్నందున ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణంలోని మిర్యాలగూడరోడ్డు, మాన్యంచెల్క, ప్రకాశంబజారు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

11న ఎస్పీ కార్యాలయంలో పాతటైర్లు, బ్యాటరీల వేలం

నీలగిరి, ఫిబ్రవరి 8 : జిల్లా ఎస్పీ కార్యాలయ పరిధిలోని మోటర్ ట్రాన్స్‌పోర్టు విభాగంలోని వాహనాలకు సంబంధించిన పాతటైర్లు, ఇనుప విడి భాగాలు, బ్యాటరీలను ఈ నెల 11న వేలం వేయనున్నట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు మోటరు ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌స్పెక్టర్ నూరప్పనాయుడు, సెల్ : 8712670170ను సంప్రదించాలని కోరారు.

నేడు గ్రామోత్సవంతో చెర్వుగట్టు జాతర ముగింపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 : చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పార్వతీ పరమేశ్వరులను అశ్వ వాహనంపై ఊరేగించారు. అనంతరం మహా మండపం వద్ద 108 కళశాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి వైభవంగా పుష్పోత్సవం ఏకాంత సేవలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గజవాహనంపై స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఈఓ నవీన్, ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

నందికొండ, ఫిబ్రవరి 8 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగార్జునసాగర్‌లో శనివారం చోటు చేసకుంది. స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్ల సందీప్‌కుమార్(30) హిల్‌కాలనీ నాలుగో వార్డులోని ఇంట్లో నివాసముంటున్నాడు. శుక్రవారం అర్థరాత్రి ఇంట్లో ఎవనూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మృతికి కారణాలు తెలియరాలేదు. సందీప్‌కు తల్లి దండ్రులు లేరు. మృతిడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దుబ్బలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

త్రిపురారంలో మెగా హెల్త్ క్యాంప్

త్రిపురారం, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని దుబ్బలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు శనివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మందికి బీపీ ఉన్నట్లు నిర్ధారించి మందు లు అందించామని, 8 మందికి థైరాయిడ్, షుగర్ ఉన్నట్లు గుర్తించి రక్త నమూనాలను సేకరించి నల్లగొండ ల్యాబ్‌కు పంపినట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు శ్రవణ్‌కుమార్, మేఘన, టీబీ సూపర్‌వైజర్ నాగిరెడ్డి, వెంకన్న, సీహెచ్ఓ వెంకయ్య, హెల్త్ అసిస్టెంట్ పుట్ట గోపాల్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి : సీపీఎం

నిడమనూరు, ఫిబ్రవరి 8 : మండలంలోని ముకుందాపురం గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి మల్లికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్ అన్నారు. శనివారం గ్రామంలోని మురుగు కాల్వలను వారు పరిశీలించి మాట్లాడారు. మురుగు కాల్వల్లో పూడిక తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నదని, దోమలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. విషయాన్ని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని, లేని పక్షంలో పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయమై పంచాయతీ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ స్పందిస్తూ పారిశుధ్యలోపం విషయం తన దృష్టికి రాలేదని, పారిశుధ్యాన్ని మెరుగు పర్చి ప్రజల అసౌకర్యాన్ని తొలగిస్తామన్నారు.

ఫంక్షన్‌హాల్లో డీజేలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 8: కనగల్ మండలం దర్వేశిపురం ఆలయ పరిధిలో ఉన్న ఫంక్షన్‌హాళ్లలో నిర్వహించే ఫంక్షన్లకు మద్యం, డీజేల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం దర్వేశిపురంలోని 20 ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులకు ఈ విషయమై నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఫంక్షన్‌హాళ్లలో శుభకార్యాలు నిర్వహించేవారు అతిథులకు మద్యం ఏర్పాటు చేయాలనుకుంటే ఎక్సైజ్‌శాఖ నుంచి, డీజేలు పెట్టాలంటే పోలీస్‌శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఫంక్షన్‌హాల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కొన్ని ఫంక్షన్‌హాళ్లలో మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడిన ఘటనలపై పలువురిపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

గ్యాస్ సరఫరాలో జాప్యం చేస్తే సహించం

ఫౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్

మాల్, ఫిబ్రవరి 8: వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఫౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల లోడ్‌తో ఉన్న ఆటోలను తనిఖీ చేశారు. వినియోగదారులు ఫోన్‌ద్వారానే గ్యాస్ బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. సిలిండర్లను బ్లాక్‌లో అమ్మితే డెలివరీ బాయ్స్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులు గ్యాస్ డెలివరీ కాగానే రసీదు తీసుకోవాలని సూచించారు.

పెద్దవూర మండల పరిషత్‌ను ఎస్సీలకు రిజర్వ్ చేయాలి

మాజీ ఎంపీటీసీ కృష్ణారావు

పెద్దవూర, ఫిబ్రవరి 8: పెద్దవూర మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాన్ని ఎస్సీలకు రిజర్వ్ చేయాలని మాజీ ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో రోస్టర్ రొటేషన్ పద్ధతిలో ఇంతవరకు ఎస్సీలకు రిజర్వ్ కాలేదన్నారు. ఈసారైనా ఎస్సీలకు రిజర్వ్ చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఏడుకొండలు, వెంకటయ్య, జీవన్, నాగయ్య, సీతారాములు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


రామగిరి : స్వపరిపాలనలో పాల్గొన్న న్యూస్ స్కూల్ విద్యార్థులు

రామగిరి, ఫిబ్రవరి 8 : పట్టణంలోని న్యూస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

చెన్నాయిపాలెం జడ్పీహెచ్ఎస్‌లో..

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహస్వామి, లక్ష్మి, దశరథ్‌నాయక్, శ్రీనివాస్, నరేందర్, ఝాన్సీ, విజయలక్ష్మి, లలిత, నీలిమా, తిరుపతమ్మ, విజయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

కొండ్రపోల్‌లో..

దామరచర్ల : మండలంలోని కొండ్రపోల్ జడ్పీహైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

దామరచర్ల : ఉపాధ్యాయులతో కొండ్రపోల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు


త్రిపురారం : ఉపాధ్యాయులతో చెన్నాయిపాలెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

ప్రతి ఎకరాకూ నీరందేలా చర్యలు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వజీరాబాద్ మేజర్ కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8: సాగర్ ఎడమ కాల్వ చివరి భూములకు నీరందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం వజీరాబాద్ మేజర్ కాల్వను ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజీరాబాద్ మేజర్ కింద వారబందీ విధానం ద్వారా నీటి విడుదల వల్ల చివరి భూములకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారబందీగా కాకుండా నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కాల్వలో పేరుకపోయిన చెత్తను తొలగించాలన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి చివరి భూములకు నీరందేలా చూస్తామన్నారు. ఆయన వెంట నాయకులు, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో పీహెచ్‌సీల వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పీహెచ్‌సీలలో గర్భిణులకు నార్మల్ డెలివరీ చేయాలని, వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని రోగులు వీటిని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో వైద్యాధికారులు శంకర్, నగేశ్, సుచరిత, నిపుల్, సంజయ్, హెచ్ఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ధర్నాను జయప్రదం చేయాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బయ్యన్న

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 : ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా సంఘాల ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో పేదలను విస్మరించిందని, దానికి నిరసనగా చేపట్టే ధర్నాకు కార్మికులు, కర్షకులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో చెర్కు పెద్దులు, నాయకులు జాల యాదమ్మ, కుమ్మరి శంకర్, దండు రవి, ఐలయ్య, కంఠమహేశ్వర్, రామచంద్రం, సైదులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు, దూడ మృతి

విద్యుదాఘాతంతో మృతి చెందిన ఆవు,దూడ

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 8 : విద్యుదాఘాతంతో ఆవు, దూడ మృతి చెందిన సంఘటన నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన చింతల నాగరాజు కొంత కాలంగా మర్రిగూడలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. శనివారం తన పొలం వద్ద ఆవులను మేతకు వదిలిపెట్టాడు. ఆవులు గడ్డిమేస్తున్న సందర్భంలో వ్యవసాయ బోరుకు వచ్చే కరెంటు తీగలు తెగి వాటిపై పడ్డాయి. దాంతో ఆవు, దూడ అక్కడిక్కడే మృతి చెందాయి. విద్యుత్ అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఇటీవలే అప్పు చేసి రూ.1.20 లక్షలు పెట్టి ఆవులను కొనుగోలు చేసినట్లు రైతు నాగరాజు తెలిపారు. ప్రస్తుతం పంటలు సరిగా పండక అందుకు చేసిన అప్పులు తీర్చలేక పోగా.. విద్యుదాఘాతంతో పశువులు మృతి చెందడంతో రైతు బోరున విలపిస్తున్న తీరు తోటి రైతులను కంటతడి పెట్టించింది. రైతు కుంటుబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమాచార హక్కు చట్టం న్యాయ సలహాదారుడి గణేశ్

చిట్యాల, ఫిబ్రవరి 8 : సమాచారహక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదాడిగా మండలంలోని పెద్దకాపర్తికి చెందిన చేకూరి గణేశ్ మాదిగను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పటోళ్ల ప్రవీన్ కుమార్ నియమించారు. ఇటీవల నల్లగొండలో జరిగిన సంఘం జిల్లాస్థాయి సమావేశంలో ఆయనకు నియామక ఉత్తర్వులు అందించారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కోదాడ బాలుర ఉన్నత పాఠశాల వద్ద పరీక్ష హాల్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 8: నవోదయ విద్యాలయాల్లో 9, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం కోదాడలో శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. కోదాడ బాలు ర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షలో 240 మంది విద్యార్థులకు గాను 181 మంది హాజరుకాగా, కేఎస్ఎస్‌బీఎం బాలికల పాఠశాలలో 240 మందికి 182 మంది, సీసీఆర్ విద్యా నిలయంలో 274 మందికి 216 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి ఎండీ. సలీంషరీఫ్ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 8: లారీ ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన పట్టణ పరిధిలోని కొమరబండలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన జి.సుధాకర్ ఏపీలోని ఏలూరుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కోదాడకు వచ్చిన ఆయన సూర్య